జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 84 | సోమవారం | 18 ఆగస్టు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

అంతా కృష్ణమయం...

ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను జాతికి అంకితం చేసిన ప్రధాని

న్యూఢిల్లీ,ఆగస్టు 17 (సందేశం టైమ్స్) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలకమైన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే సెక్షన్, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్–2 ప్రాజెక్టులను ఆదివారంనాడు మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభించారు. ఈ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కొత్త రోడ్లు ప్రారంభంతో గురుగ్రామ్ నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 20 నిమిషాల్లో చేరుకోవచ్చు. రూ.11,000 కోట్లతో ఈ ప్రాజెక్టులను చేపట్టాను. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను దాదాపు 7,716 కోట్లతో చేపట్టారు. ఢిల్లీ శివారు ప్రాంతాలను కలుపుతూ 76 కిలోమీటర్లు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ ప్రాజెక్టుతో అనుసంధానం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానితో పాటు రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ తదితరులు పాల్గొన్నారు.ప్రధాని ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎక్స్‌ప్రెస్‌వే పేరు ద్వారక అని, ఈ ఈవెంట్ జరుగుతున్నది రోహిణిలోనని, తాను కూడా ద్వారకాధీష్ గడ్డకు చెందిన వాడినని, అంతా కృష్ణమయంగానే కనిపిస్తోందని అన్నారు. ఆగస్టు మాసం ఫ్రీడం, రివల్యూషన్ రంగులతో కలర్‌ఫుల్‌గా ఉందన్నారు. ఈరోజు ఢిల్లీలో అభివృద్ధి రివల్యూషన్ కనిపిస్తోందన్నారు. కొద్దిసేపటి క్రితమే ఢిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్డు అనుసంధానమయ్యాయని చెప్పారు. ఢిల్లీ ఎన్‌సీఆర్, గురుగావ్ మొత్తానికి ఈ అనుసంధానం ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి దేశ ఆర్థికవ్యవస్థ, స్వయం సమృద్ధి, దేశ ఆత్మస్థైర్యంపై తాను ఎంతో భరోసా వ్యక్తం చేశానని, యావత్ ప్రపంచం ఇండియా వైపు చూసినప్పుడు వారి మొదటి చూపు ఢిల్లీపై పడుతుందని అన్నారు. అందువల్ల ఢిల్లీని మనం అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దాలని, అందరూ ముక్తకంఠంతో 'ఇది అభివృద్ధి భారతదేశ రాజధాని' అని నినదించాలని పేర్కొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు!

ఆగస్టు 17 (సందేశం టైమ్స్) : తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాలు రోడ్లు, మౌలిక వనతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రత్యేకంగా రోడ్లు–భవనాల శాఖ పరిధిలో ఉన్న రహదారులు దాదాపు ధ్వంసమైపోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో రోడ్లు చిత్తడిగా మారి, కంకరలు బయటకు వచ్చి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత వర్షాకాలంలో చేపట్టిన మరమ్మతులు కూడా ఈ సారి కురిసిన భారీ వానలకు తట్టుకోలేకపోయాయి. ఫలితంగా మరింత నష్టం సంభవించింది. శనివారం వరకు అధికారులు సేకరించిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో మొత్తం 454 ప్రాంతాల్లో 629.22 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయి. వీటిలో 22 ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి.రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది.యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టాలని శాఖ యంత్రాంగం ఈ దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టడానికి రూ. 28.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇక శాశ్వత మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు రూ. 678.86 కోట్లు అవసరమని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రాష్ట్రంలోని మొత్తం 37 ఆర్‌అండ్‌బీ డివిజన్లలో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టాలని శాఖ యంత్రాంగం దృష్టి సారించింది.ఈ మేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో మాట్లాడారు. మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

మేడ్చల్ సరోగసి కేసును సుమోటోగా తీసుకుని ఎఫ్ఐఆర్ నమోదు..

హైదరాబాద్:ఆగస్టు 17 (సందేశం టైమ్స్) : రెండు తెలుగు రాష్ట్రాల్లో సరోగసి కేసులు వేల సంఖ్యలో వెలుగులోకి వస్తుండటం, అటూ అధికారులను, ప్రజలను ఆశ్యర్యానికి గురిచేస్తుంది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తూ.. ముందుకు దూసుకెళ్తున్నారు. తాజాగా మేడ్చల్ సరోగసి కేసును సుమోటో కేసుగా తీసుకుని పేట్ బషీరాబాద్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బీఎన్ఎస్ 318(4), 61(2) యాక్ట్ కింద రెండు కేసులు.. యాక్ట్ కింద రెండు కేసులతో పాటు సరోగసి యాక్ట్ కింద 4 కేసులు నమోదు చేశారు పోలీసులు.

మేడ్చల్ సరోగసి కేసును సుమోటోగా తీసుకుని ఎఫ్ఐఆర్ నమోదు..

హైదరాబాద్:ఆగస్టు 17 (సందేశం టైమ్స్) : రెండు తెలుగు రాష్ట్రాల్లో సరోగసి కేసులు వేల సంఖ్యలో వెలుగులోకి వస్తుండటం, అటూ అధికారులను, ప్రజలను ఆశ్యర్యానికి గురిచేస్తుంది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తూ.. ముందుకు దూసుకెళ్తున్నారు. తాజాగా మేడ్చల్ సరోగసి కేసును సుమోటో కేసుగా తీసుకుని పేట్ బషీరాబాద్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పగ తీర్చుకుంటోంది, వాళ్లకు నీటి విలువ తెలీదు : హరీశ్ రావు

హైదరాబాద్, ఆగస్టు 17 (సందేశం టైమ్స్) : రేవంత్ రెడ్డి సర్కారుపై బీఆర్ఎస్ నేత, ఆ పార్టీ సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పగ తీర్చుకుంటోందన్నారు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం, రైతుల గురించి తెలియదన్న హరీశ్ రావు, సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కు నీటి విలువ తెలియదని ఎద్దేవా చేశారు. 'బీఆర్ఎస్ నేతల మీద కోపం ఉంటే.. రైతులకు శిక్ష వేస్తారా? బురద రాజకీయాల కోసం వరద నీళ్లను సముద్రంలోకి వదలకండి. కాళేశ్వరం కూలిందని గోబల్స్ ప్రచారం చేస్తున్నారు. కావాలనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయడం లేదు. ప్రజలకు కీడు చేస్తే.. అది ప్రభుత్వమే అనుభవిస్తుంది.' అంటూ హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి రిజర్వాయర్లను నింపాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

రేవంత్ ఫ్యూచర్ సిటీకి ఫ్యూచర్ లేదు : కేటీఆర్

హైదరాబాద్:ఆగస్టు 17 (సందేశం టైమ్స్) : నగరంలోని ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఫార్మాసిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన (ఆదివారం) మీడియాతో మాట్లాడారు..సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తన అవివేకంతో.. గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేశారని మండిపడ్డారు. దాని స్థానంలో అవాస్తవ ప్రాజెక్ట్ అయిన ఫ్యూచర్ సిటీని ప్రవేశపెట్టారని ఆయన ధ్వజమెత్తారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

సింగూర్ ప్రాజెక్ట్ ను పరిశీలించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా .

డ్యామ్ పైన సింగూర్ భద్రత పై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , ఇరిగేషన్ ఉన్నతాధికారుల తో సమీక్ష.

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17ఆగస్టు: సింగూర్ ప్రాజెక్టు కు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న 31, 968 క్యూసెక్కుల వరదను దృష్టిలో పెట్టుకొని డ్యామ్ దిగువ కు 43,634 క్యూసెక్కుల వరదను 5 గేట్ల ద్వారా వదులుతున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి వివరించిన ఇరిగేషన్ అధికారులు . సింగూర్ ప్రాజెక్టు భద్రత పై డ్యామ్ సేఫ్టీ కమిటీ ఇచ్చిన నిబంధనలను దృష్టిలో పెట్టుకొని 520 . 5 మీటర్ల వరకు నీటి నిల్వ ను యావరేజ్ గా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు .డ్యామ్ సేఫ్టీ పై ప్రత్యుమ్నాయ మార్గాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య , ఇరిగేషన్ పొచ్చా మల్లు , రెవిన్యూ అధికారులు . ఇరిగేషన్ , పోలీస్ అధికారులతో చర్చించారు .

ముస్లాపూర్ లో ఘనంగా శ్రీ మహాత్మ విశ్వ గురు బసవేశ్వర విగ్రహావిష్కరణ

సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ ఇంచార్జ్ 17ఆగస్టు: గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మా విశ్వ గురు బసవేశ్వరుడు-12వ శతాబ్దంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిన ధార్మిక వ్యక్తి -ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలి.నేటి సమాజానికి ఎంతో ఆదర్శమూర్తి మహాత్మ బసవేశ్వరుడు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ మాట్లాడారు. గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మా విశ్వగురు బసవేశ్వరుడని, 12వ శతాబ్దంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిన ధార్మిక వ్యక్తి అని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని , ఆయన నేటి సమాజానికి ఎంతో ఆదర్శమూర్తి, మహాత్మడని వీరశైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ అన్నారు .ఆదివారం అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని బసవేశ్వర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఉదయం నుండి బసవేశ్వరుని భజన కార్యక్రమాలు నిర్వహించారు

ఇసోజుపేట వద్ద ప్రధాన కాలువకు గండిపరిశీలించి.. మంత్రి కలెక్టర్

-ప్రధాన కాలువకు పడిన గండి వెంటనే మరమ్మత్తు చేయాలి

-సింగూరు ప్రాజెక్టు పుల్కల్ మండలం ఇసోజుపేట గ్రామం వద్ద రాజనర్సింహ ప్రధాన కాల్వకు గండి పడిన విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా సంఘటన స్థలాన్ని సందర్శించారు.

-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి పరిస్థితిని పరిశీలించారు.

సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17: సింగూరు ప్రాజెక్టు పుల్కల్ మండలం ఇసోజుపేట గ్రామం వద్ద రాజనర్సింహ ప్రధాన కాలువకు గండిపడిన విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా సంఘటన స్థలాన్ని సందర్శించారు ఆయన వెంట జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యత కలిసి పరిస్థితిని పరిశీలించారు. కాల్వకు పడిన గండిని వెంటనే మరమ్మతు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే పనులుప్రారంభించాలని మంత్రి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలాగే భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రైతుల సమస్యలు నివారించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు.

రేపు మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17ఆగస్టు: బంగాళాఖాతంలో ఈ నెల 18, 23 తేదీల్లో అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వీటి ప్రభావంతో రాగల మూడు రోజుల్లో ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోస్తాంధ్రలో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. సోమవారం తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. 18, 19 తేదీల్లో అత్యంత అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

చిరంజీవి కార్మికులతో మాట్లాడతా అన్నారు: నిర్మాత సి.కల్యాణ్

హైదరాబాద్:సందేశం టైమ్స్: ఫిల్మ్ ఫెడరేషన్ సమ్మె కారణంగా గత కొద్ది రోజులుగా తెలుగు సినీ పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పలు సినిమాల షూటింగ్‌లు ఆగిపోయాయి. పలు సార్లు తెలుగు సినిమా నిర్మాతలు, కార్మికుల మధ్య చర్చలు జరిగినా అవి సఫలం కాలేదు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి రంగంలోకి దిగుతున్నట్టు వార్తలు వచ్చాయి. తాజాగా తెలుగు సినిమా నిర్మాత సి.కల్యాణ్ , పలు ఇతర ప్రముఖులు చిరంజీవిని కలిసి సమస్యను వివరించారు.'ఈరోజు చిరంజీవి గారిని కలిశాము. ఈ సమస్య సాల్వ్ కావాలని చిరంజీవి మాతో ఫాలో అప్ చేస్తూనే ఉన్నారు. నిర్మాతలు కూడా చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ముఖ్యంగా చిన్న నిర్మాతలు బాగా సఫర్ అవుతున్నారు. రేపు ఫెడరేషన్ వారు చిరంజీవి గారిని కలవబోతున్నారు. తన వంతుగా కార్మికులతో మాట్లాడాతానని చిరంజీవి హామీనిచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ కూడా కృషి చేస్తున్నార'ని నిర్మాత సి.కల్యాణ్ తెలిపారు.తాను ఛాంబర్‌కు కౌన్సిల్ ఫెడరేషన్ దూతగా ఉన్నానని కల్యాణ్ పేర్కొన్నారు. తనకున్న అనుభవంతో ప్రాక్టికల్ సమస్యలను చిరంజీవికి వివరించానని చెప్పారు. చిరంజీవి గారు పెద్ద మనిషిగా, ఇరు వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఉన్నారని కల్యాణ్ తెలిపారు. వర్కర్స్‌ను నిర్మాతలు కలిసి కన్విన్స్ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేబర్ కమీషనర్ రికార్డ్ రూల్స్ ప్రకారం సినిమాలకు వర్క్ చేయలేమని, త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని నమ్ముతున్నానని కల్యాణ్ తెలిపారు.

సింగూరు, మంజీరా గేట్లు ఓపెన్.

సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గ ఇంచార్జి 17ఆగస్టు: హైదరాబాద్సిటీ,గ్రేటర్ హైదరాబాద్ కు తాగునీటిని అందించే ప్రధాన జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు, మంజీరా, నాగార్జున సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్కు చేరుకుంటున్నాయి.ఫలితంగా ఇప్పటికే హిమాయత్ సాగర్గేట్లు ఎత్తగా, శనివారం సింగూరులో 5 గేట్లు, మంజీరాలో 5 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఉస్మాన్ సాగర్ నీటి మట్టం 1786.65 అడుగులకు చేరగా, మరో రెండు- మూడు రోజుల్లో గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సింగూరులో 21.47 టీఎంసీలు, మంజీరాలో 1650.2 అడుగుల నీటి నిల్వ ఉంది. ఈ జలాశయాలు ఈసారి ఆగస్టులోనే ఫుల్ కావడంతో రాబోయే రెండేండ్లపాటు హైదరాబాద్ కు నీటి సమస్య ఉండదని అంచనా వేస్తున్నారు.

కాకతీయుల రహస్య సొరంగాలున్న నేల ఇదే..

సందేశం టైమ్స్: కాసే సర్వప్ప రచించిన సిద్ధేశ్వర చరిత్ర'లో కాకతీయ రుద్రదేవుడు (క్రీ.శ.1042 నుంచి 1130) మహాశక్తికి గుడి కట్టించినట్లు ఉంది. వరంగల్ జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో మొగిలిచర్ల గ్రామంలో ఈ 'ఏకవీర' దేవాలయం ఉంది.వినుకొండ వల్లభరాయుడు రచించిన క్రీడాభిరామం వంటి పురాతన గ్రంథాల్లో కూడా ఈ దేవాలయంపై ప్రత్యేక ప్రస్తావనలు ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. గర్భ గుడి అంతరాలు చిన్న గదులుగా 28 స్తంభాలతో విశాలమైన అర్ధమంటపంతో కూడిన దేవాలయం ఇది. ఎనిమిది పెద్ద స్తంభాలు ఉండగా, మధ్యలో నాలుగు, గర్భ గుడి ముందు రెండు, దాని లోపల రెండు స్తంభాల చొప్పున ఏర్పాటు చేశారు. మరో 20 చిన్న స్తంభాలు ఆలయానికి తూర్పు వైపున ఉన్నాయి. మొత్తంగా ఈ ఆలయం శిలా ఫలకంపై నిర్మించినట్లుగా చరిత్రకారులు చెబుతున్నారు. అలాగే దేవాలయానికి ముందు 20 అడుగుల దూరంలో ఉన్న ఇసుక రాతి గుండ్లను తొలిచి చేసిన గుహలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. రెండింటిలోనూ పానవట్టాలు, లింగ ప్రతిష్ట కొరకు తొలిచిన గుంటలు ఉన్నాయంటున్నారు. ఒకదానిలో రాతి అరుగునే పానపట్టంగా మార్చి శివలింగ ప్రతిష్ట చేసినట్టుగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆ రెండు రాతి గుహల నడుమ మరొక గుండుకు తొలచిన అర్ధశిల్పా మంటపాలు దీర్ఘ చతుర ప్రాకారాలుగా ఉన్నాయి. తొలుత జైనులైన కాకతీయ పాలకులు శైవులుగా మారడంతో ఎన్నో జైన దేవాలయాలు శైవాలయాలుగా మారాయి. 'మొగిలిచర్ల కూడా ఒకప్పటి జైన స్థానమేనని చెప్పడానికి అనేక చారిత్రక ఆధారాలున్నాయ'ని చరిత్రకారుడు అరవింద్ ఆర్య పేర్కొన్నారు.

ఖజానా దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

రాయదుర్గం/హైదరాబాద్ సిటీ, ఆగస్టు17, సందేశం టైమ్స్: ఈనెల 12న చందానగర్ ఖజానా జ్యువెలరీ దుకాణంలో జరిగిన దోపిడీ కేసును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. బిహార్‌కు చెందిన ఏడుగురు దొంగలు ఈ దోపిడీకి పాల్పడినట్లు గుర్తించారు. 48 గంటల్లోనే ఇద్దరు దొంగలను పట్టుకున్నామని మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దోపిడీ గురించి తెలియగానే 10 బృందాలుగా ఏర్పడి వేట కొనసాగించామన్నారు. టెక్నికల్, సైంటిఫిక్, హ్యూమన్ ఇంటలిజెన్స్‌తో దోపిడీకి పాల్పడింది బిహార్ ముఠాగా గుర్తించామని తెలిపారు. 24 గంటల్లోనే ఏడుగురు నిందితులను గుర్తించి, 48 గంటల్లోనే ఇద్దరు దొంగలను పుణేలో అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

మేడిగడ్డ బ్యారేజీని బాంబులతో పేల్చారు

హైదరాబాద్, ఆగస్టు 17, సందేశం టైమ్స్: కేసీఆర్‌ను గద్దె దించడానికి మేడిగడ్డ బ్యారేజీని బాంబులతో పేల్చారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి చేసిన ఈ కుట్రపై సిట్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మట్టి, ఇసుక కుంగడం వల్ల ప్రమాదం జరిగితే స్తంభాలకు పగుళ్లు రావని, కానీ మేడిగడ్డ వద్ద వచ్చాయని ప్రవీణ్ కుమార్ అన్నారు. జెలిటిన్ స్టిక్స్, డిటోనేటర్లు వంటి పేలుడు పదార్థాలు వాడితేనే ఇలాంటివి జరుగుతాయని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారని తెలిపారు. 2023 అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ వద్ద భారీ పేలుడు శబ్దాలు వచ్చి రెండు కిలోమీటర్ల మేర ధ్వని వినిపించిందని రవికాంత్ అనే ఇంజనీర్ ఫిర్యాదు చేయగా మహదేవ్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారని ప్రవీణ్ చెప్పారు. అసాంఘిక శక్తులు బ్యారేజీని కూల్చడానికి కుట్ర చేసినట్టు సదరు ఇంజనీర్ ఫిర్యాదులో పేర్కొన్నా.. పోలీసులు పట్టించుకోలేదని, కేసు రెండేళ్లుగా పెండింగ్‌లోనే ఉందని వాపోయారు. ఈ కేసును విచారించి, నిజానిజాలు తేల్చాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

సంపాదకీయం

ఓటర్ జాబితాల విశ్వసనీయత ఎంత

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్)ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం గత వారాంతంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కు రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. అవి: ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలిబీ ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలి. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగుతోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు కొన్ని ఉన్నాయి. అవి అసాధారణమైనవే కాదు, చాలా కలవరం కలిగిస్తున్నవి కూడా. ముందుగా పేర్కొనవలసినది సవరణ ప్రక్రియ పేరు. గతంలో ఓటర్ల జాబితా సవరణను ప్రత్యేక లేదా సంగ్రహ సవరణగా పేర్కొనేవారు. రెండోది సవరణను చేపట్టిన నిర్దిష్ట సమయం: ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. మూడోది టైమ్ షెడ్యూల్: ఈ ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో పూర్తి చేశారు. అభ్యంతరాలు, వాదనలను మరో 30 రోజుల్లో పరిష్కరిస్తారు. నాల్గోది 'సర్' పరిధి: ఇంతకు ముందు ఓటర్ల జాబితా సవరణకు అప్పటికి చివరిసారిగా జరిగిన సవరణను ప్రాతిపదికగా తీసుకునేవారు. అయితే బిహార్ 'సర్'కు 2024ఓటర్ల జాబితాలను ప్రాతిపదికగా తీసుకోలేదు. వాటిని పక్కన పెట్టేశారు. బిహార్‌కు పూర్తిగా సరికొత్త ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ 'సర్' లక్ష్యం, సందేహం లేదు. ఐదోది: ఓటర్ల జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఎనలేని ప్రాధాన్యమిస్తూ కొత్త ఓటర్ల పేర్లను చేర్చడంపై మౌనం వహించడం. ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ఈ వైఖరి వింతగా ఉన్నది. ఈ ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించినట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించుకున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది.జనన మరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సరైన విషయమే. అయితే 18 సంవత్సరాల వయసు వచ్చిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం సముచితం కాదూ? ఇది ఎన్నికల సంఘం విధ్యుక్తధర్మం కాదూ? బిహార్ ముడి జనన రేటు (క్రూడ్ బర్త్ రేట్ %–% ఒక నిర్దిష్ట సంవత్సరంలో ప్రతి 1000 మంది జనాభాకు సంభవించే ప్రత్యేక జననాల సంఖ్యను సూచిస్తుంది. ఇది సంతానోత్పత్తి స్థాయి, జనాభా పెరుగుదలకు ప్రాథమిక సూచన) దృష్ట్యా 2024లో లోక్‌సభ ఎన్నికలు ముగిసిన నాటి నుంచి 18 సంవత్సరాల వయస్సు వచ్చిన యువతీ యువకులు లక్షల సంఖ్యలో ఉంటారు. ఇది సందేహాతీతమైన వాస్తవం. మరి ఈ కొత్త వయోజనుల పేర్లను కొత్త జాబితాలో చేర్చారా? ఈసీఐ ప్రతిస్పందించలేదు. కారణమేమిటి? ఎవరికీ తెలియదు.36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఈసీఐ ఎలా వచ్చింది? ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారా? సంబంధిత వ్యక్తులు తాము శాశ్వతంగా బిహార్ నుంచి వెలుపలి ప్రదేశాలకు వలసపోయామని తమకు తామే అంగీకరించారా? సదరు 36 లక్షల మంది ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి ప్రయత్నించిందా? 'సాధారణంగా స్థానికుడు' అన్న భావన ప్రామాణికతకు న్యాయపరమైన వ్యాఖ్యానాన్ని త్రోసిపుచ్చి దానికి ప్రత్యామ్నాయంగా 'శాశ్వతంగా వలసపోయినవాడు' అన్న భావనను ఈసీఐ ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టింది? ఏ ఒక్కరికీ తెలియదు. 'సర్' కార్యక్రమానికి విశ్వసనీయత లేదు, పారదర్శకత లోపించింది, సమర్థించే సాక్ష్యాధారాలు, సహేతుకమైన నిర్ణయాలు కొరవడ్డాయి. అసలు ఈ ప్రత్యేక సమగ్ర సవరణను ముందస్తు భావనలతో చేపట్టినట్టు కనిపిస్తోంది. వాటిని నిరూపించేందుకే ఆ కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నట్టుగా ఉన్నది. జాతి జనాభా ఏటా 0.89 శాతం చొప్పున పెరుగుతున్న దేశంలో ఓటర్ల జాబితా సవరణ ఏ విధంగా చేసినా ఓటర్ల సంఖ్య విధిగా పెరుగుతుంది. అయితే భారత ఎన్నికల సంఘం బిహార్‌లో చేపట్టిన 'సర్' కార్యక్రమం అందుకు పూర్తి విరుద్ధమైన ఫలితాలనే చూపిస్తోంది! 'సర్' అసలు ఉద్దేశం సంఖ్యానేక ప్రజల ఓటు హక్కును రద్దు చేయడమే. ఈ కారణంగానే తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటు వేసేందుకు అనుమతి ఉండదేమోనని ఎంతో మంది బిహారీలు సహేతుకంగానే శంకిస్తున్నారు. 'సర్'ను ఇతర రాష్ట్రాలలో కూడా చేపడతారని తెలుస్తోంది. బిహార్‌లో ఆ ప్రక్రియ ఫలితాల ఆధారంగా చూస్తే కోట్లాది ప్రజల ఓటుహక్కు రద్దయ్యే అవకాశమున్నది.కర్ణాటకలో ఓటర్ల జాబితాకు సంబంధించి బహిర్గతమైన మరొక వాస్తవం ప్రజాస్వామ్యవాదులను అమితంగా జడిపిస్తోంది. ఆ రాష్ట్రంలోని 28 పార్లమెంటరీ నియోజకవర్గాలలో బెంగళూరు సెంట్రల్ ఒకటి. ఆ లోక్‌సభా నియోజకవర్గంలో ఎనిమిది శాసనసభా నియోజకవర్గాలు ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో బెంగళూరు సెంట్రల్ ఫలితాలు చూద్దాం. అందులోని ఎనిమిది శాసనసభా నియోజకవర్గాలలో ఒకటైన మహదేవపుర విషయాన్ని కాసేపు పక్కన పెడదాం. కాంగ్రెస్ అభ్యర్థి నాలుగు అసెంబ్లీ, బీజేపీ అభ్యర్థి మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలోను ఆధిక్యతలో ఉన్నారు. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో నికర ఆధిక్యత 82,178 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థికి అనుకూలంగా ఉన్నది. ఇప్పుడు మహదేవపుర నియోజకవర్గ ఫలితాన్ని చూద్దాం. ఈ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థికి 1,14,046 ఓట్ల ఆధిక్యత ఉన్నది.

నాగేష్ షేట్కార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన. వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 16ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో సాయి బాబా పంక్షన్ హాల్ లో శనివారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్, యువ నాయకులు సాగర్ షేట్కార్ సమక్షంలో ఎంపీ సోదరుడు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్,మానూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర పాటిల్, నాగల్గిద్ద మండల ఉపాధ్యక్షులు సంతోష్ పాటిల్, నారాయణఖేడ్ మండల ఉపాధ్యక్షులు సోఫీ, నారాయణఖేడ్ ఎన్ ఎస్ యూ ఐ ప్రెసిడెంట్ పాల్గొని ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దత్తు రెడ్డి, సాయి చరణ్,ఖలేదు, విజయ్ స్వామి, జ్ఞానేశ్వర్, ఓంకార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు చేరకుండా అక్రమాలకు పాల్పడ్డ 6 గురు నిందితుల అరెస్ట్.

- రూ.9.30 లక్షలు స్వాధీనం
- 8 చెక్కులు స్వాధీనం.

అరెస్ట్ చేయబడిన కేసు వివరములు

నిందితుల వివరములు

1) చెడపంగు నరేష్, వయసు: 30 సం,,లు, కులం యస్ సి మాదిగ, వృత్తి: ప్రయివేటు ఉద్యోగం అంజని సిమెంట్ కంపెనీ, నివాసం: దొండపాడు గ్రామం, చింతలపాలెం,

2) మర్ల వీరబాబు,, 34 సం,,లు, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, వేపల మాదారం గ్రామం మేళ్లచెరువు మండలం,

3) ఉప్పుల మధు, వయస్సు: 35 సం,,లు, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, సర్వారం గ్రామం మోతే మండలం,

4) సురగాని రాంబాబు, వ,, 34 సం,,లు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, నారాయణగూడెం గ్రామం, మునగాల మండలం,

5) గుంటుక సందీప్, వ,,34 సం,,లు, కులం: ముదిరాజ్, వృత్తి: శాసన మండలి లో ఔట్ సోర్స్ లో కంప్యూటర్ ఆపరేటర్ , బతుకమ్మ కుంట, అంబర్ పేట రంగశాయిపేట, వరంగల్,

6) రంగిశెట్టి వెంకట రావు, వ,, 30 సం,,లు, కులం: మున్నూరు కాపు, వృత్తి: ప్రైవేట్ జాబ్, రామాపురం గ్రామం మేళ్లచెరువు మండలం.

జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు.

స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములు

1) రూ. 9,30,000/– నగదు , 2). 5 సెల్ ఫోన్లు , 3). 6 వాడని చెక్కులు.

(44 చెక్కుల మొత్తం విలువ : రూ. 15,83,500/– అందులో విత్ డ్రా కానీ 8 చెక్కుల విలువ రూ. 2,20,500/– విత్ డ్రా చేసిన 36 చెక్కుల విలువ రూ. 13,63,000/– మొత్తం ఫేక్ లబ్ధిదారులకు కమిషన్ రూపంలో ఇచ్చినవి 1,18,000/– నేరస్థుల నుండి రికవరి చేసిన నగదు రూ. 9,30,000/– –1 వద్ద నుండి రూ.1,40,000/– , –2 వద్ద నుండి రూ.90,000/– –3 వద్ద నుండి రూ.2,50,000/– –4 వద్ద నుండి రూ.2,50,000/– –5 వద్ద నుండి రూ.2,00,000/–).

నేర విధానము.

కోదాడ నియోజకవర్గం మాజీ శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారి క్యాంప్ ఆఫీసు నందు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా పని చేసే చెడపంగు నరేష్, మరియు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారి వద్ద ప్రైవేట్ లు గా పని చేసిన మర్ల వీరబాబు, ఉప్పల మధులు వద్దనే ముఖ్య మంత్రి సహాయ నిధి సంబందించిన చెక్కులను కలిగి మర్ల వీరబాబు, ఉప్పల మధు లు పర్యవేక్షించేవారు. 2023 సం,, నవంబర్ నెలలో జనరల్ ఎలెక్షన్ కోడ్ వస్తున్నది చూసి క్యాంప్ ఆఫీసు నందు పని చేసిన నరేశ్, వీరబాబు, మధు, మరియు వారి వెంట తిరిగే సూరగని రాంబాబు దురుద్దేశంతో కొన్ని వివిధ పేర్లతో ఉన్న 44 చెక్ లను ప్రక్కన పెట్టి అట్టి చేక్కులను వారు రీవాలిడేషన్ చేయించుకొని అదే పేర్లతో ఉన్నవేరే వ్యక్తులను చూసుకొని వారి అకౌంట్ లో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నినారు, అట్టి పథకం లో బాగంగా 44 చెక్కులను వారికి తెలిసిన శాసనమండలి లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న గుంటుక సందీప్ అనే వ్యక్తి ద్వారా రివాలిడేషన్ చేయించి అదే పేర్లతో ఉన్నవారిని చూసుకొని వారి యొక్క అక్కౌంట్స్లో చెక్కులు జమ చేయించి అట్టి డబ్బులను లబ్ది దారులకు చెందకుండా నకిలీ అక్కౌంట్స్ ద్వారా డబ్బులు డ్రా చేయగా వచ్చిన డబ్బులు అందరు కలిసి పంచుకున్నారు. చెడపంగు నరేష్ తన స్నేహితుడు అయిన రంగిశెట్టి వెంకట రావు అక్కౌంట్ ద్వారా డబ్బులు డ్రా చేసే వాడు, గుంటుక సందీప్ నుండి డ్రా చెయ్యని 6 చెక్కులు, వారు నేరానికి వాడిన సెల్ ఫోన్లు 5, నకిలీ అక్కౌంట్స్ ద్వారా ఖర్చులు పోగా మిగిలిన రూ. 9,30,000/– నగదు స్వాదీనం చేసుకోవడం జరిగినది, మోసం చేసి బ్యాంక్ ల నుండి డ్రా చేసిన డబ్బులు రూ. 13,63,000/–రూపాయల విలువ ఉండును, అరెస్ట్ చేసిన ముద్దయులను రిమాండ్ కు తరలించబడును. మాజీ గారి అధ్వర్యంలో లబ్దిదారులు ధరకాస్తు చేసుకున్నారు, క్యాంప్ కార్యాలయం నందు పని చేసే ప్రవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తుల పేర్లు మార్చి మాజీ గారికి తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లు మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారు, ఇట్టి చెక్కుల కేసును త్వరితగతంగా ఛేదించడం లో పర్యవేక్షణ చేసిన శ్రీధర్ రెడ్డి, చాకచక్యత ప్రదర్శించన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ . శివ శంకర్, హనుమ నాయక్, ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ హరికృష్ణ,, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, , శ్రీనివాస్, సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యల్లా రెడ్డి, సతీశ్ నాయుడు, రాంబాబు లను సూర్యాపేట జిల్లా . నరసింహ గారు ఈ సందర్భంగా అభినందించడం జరిగినది, ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి గారు రివార్డ్స్ అందించారు.

అలరించిన గోపికృష్ణుల వేషధారణ, శ్రీకృష్ణ జన్మాష్టమి

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 16ఆగస్టు: సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వేల్లి గ్రామం లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు గోపికృష్ణుల వేషధారణ అలరించింది. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్న వయసులోని పిల్లలు గోపిక, కృష్ణుల వేషధారణలో కొత్తదనంతో బడికి వచ్చే పిల్లలు వేషాదనలో కనిపించడంతో పలువురిని అలరించింది. తమ్మాలి శివానీల చెంద్రశేఖర్ దపతుల కుమారుడు హర్షవర్ధన్ శ్రీకృష్ణుల వేషధారణ ఆకట్టుకుంది.

హమ్మయ్యా.. బతికాం!

గెడ్డలో కొట్టుకుపోతున్న వ్యక్తులను కాపాడి ఒడ్డుకు తీసుకొస్తున్న యువకులు

కాపాడిన యువకులు

వంతెన నిర్మించాలని గిరిజనుల డిమాండ్

మక్కువ రూరల్, ఆగస్టు 16(సందేశం టైమ్స్):: దుగ్గేరు గ్రామం సమీపంలోని అడారి గెడ్డలో కొట్టుకు పోతున్న ఇద్దరు వ్యక్తులను స్థానిక యువకులు కాపాడి క్షేమంగా ఒడ్డుకు చేర్చారు. అయితే ఈ ఘటనలో వారి బైక్ మాత్రం వరద ఉధృతిలో కొట్టుకుపోయింది. వివరాల్లోకి వెళ్తే.. పనసభద్ర పంచాయతీ పరిధి గిరిశిఖర గ్రామం పొయ్యమాలకి చెందిన చోడిపిల్లి చంద్ర బైక్‌పై ఉదయం తన బంధువుతో కలిసి మక్కువ ప్రాంతానికి వెళ్లాడు. స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా గిరిజన హాస్టల్‌లో చదువుతున్న తమ పిల్లలను చూసి సాయంత్రం తిరిగి స్వగ్రామానికి బయల్దేరాడు. మార్గమధ్యలో అడారి గెడ్డపై ఉన్న కాజ్‌వేను దాటి వెళ్లేందకు ప్రయత్నించాడు. అయితే గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఒక్కసారిగా అక్కడ వరద ఉధృతి పెరిగింది. దీంతో వారు అదుపు తప్పి గెడ్డలో జారిపడ్డారు. బైక్‌తో సహా కొంతదూరం కొట్టుకుపోయారు. ఇది గమనించిన గుంటభద్ర గ్రామానికి చెందిన యువకులు ఒక్కసారిగా గెడ్డలోకి దూకి వారిద్దరినీ కాపాడారు. క్షేమంగా ఒడ్డుకు చేర్చడంతో అక్కడకున్నవారంతా ఊపిరిపీల్చుకున్నారు. గాయాలేమీ కాకపోవడంతో వారు వేరే వాహన సాయంతో ఇళ్లకు చేరారు. కాగా గుంటభద్రతో మరో పలు గ్రామాల గిరిజనులు అడారు గెడ్డపై తాడును కట్టి ఒక్కొక్కరుగా కాజ్‌వేను దాటి ఇళ్లకు చేరుకున్నారు. ఏటా వర్షాకాలంలో తమకి ఈ ఇబ్బందులు తప్పడం లేదని, తక్షణమే ఈ ప్రాంతంలో వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.

2,050 హెక్టార్లలో వరి పంట మునక

ఉంగుటూరు మండలం కైకరంలో జాతీయ రహదారి పక్కన మునిగిన పంట చేలు

ఏలూరుసిటీ, ఆగస్టు 16(సందేశం టైమ్స్):బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో గత రాత్రి నుంచి భారీగానే వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి కొంత వర్షాలు శాంతించినా తిరిగి సాయంత్రం నుంచి వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా సార్వా వరి సాగులో 2,050 హెక్టార్లలో వరి పంట ముంపునకు గురైందని జిల్లా వ్యవసాయ శాఖ నివేదికలు చెబుతున్నాయి. భీమడోలు మండలంలో 140, ఉంగుటూరు 1,740, దెందులూరు 20, పెదపాడు 32, నిడమర్రు 118 హెక్టార్లలో వరి పంట మునిగిపోయింది. దాదాపు 1135 రైతులకు చెందిన ఈ వరి పంట వివిధ దశల్లో ఉండగా ముంపునకు గురైందని, ప్రస్తుతం వరి పంటకు నష్టం వాటిల్లే అవకాశాలు లేవని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గత 24 గంటల్లో జిల్లాలోనే అత్యధికంగా నిడమర్రు మండలంలో 182.4 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లాలో సరాసరి వర్షపాతం 65.5 మి.మీ గా నమోదైంది. ఉంగుటూరు 159.6, పెదవేగి 134.6, భీమడోలు 103.6, ఏలూరు అర్బన్ 97.8, దెందులూరు 89.4, ద్వారకాతిరుమల 89.4, జీలుగుమిల్లి 88, ఏలూరురూరల్ 85, ముసునూరు 78.8, కామవరపుకోట 75.6, పెదపాడు 70, చింతలపూడి 57.2, చాట్రాయి 55.6, లింగపాలెం 53.6, టి.నరసాపురం 47.2, ముదినేపల్లి 45.6, ఆగిరిపల్లి 45.2, నూజివీడు 41.4, కైకలూరు 41.2, మండవల్లి 7.8, జంగారెడ్డిగూడెం 37, కలిదిండి 36.8, వేలేరుపాడు 25.6, బుట్టాయిగూడెం 20.4, కొయ్యలగూడెం 16.2, పోలవరం 10.6, కుక్కునూరు 8.4 మి.మీ వర్షపాతాలు నమోదయ్యాయి.

ఇళ్ల మధ్య సెల్ టవర్ వద్దు..

సెల్ టవర్‌కు వ్యతిరేకంగా సంతకాలు చేస్తున్న స్థానికులు

ముసునూరు, ఆగస్టు 16(సందేశం టైమ్స్): మండలంలోని అక్కిరెడ్డిగూడెంలో నివాస గృహాల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్‌ను తక్షణమే నిలిపివేయాలని స్థానికులు అధికారులను కోరారు. కలెక్టర్ వెట్రిసెల్వి, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న, ఎంపీడీవో సత్యనారాయణలకు స్థానికులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ పులిబళ్ళ లక్ష్మీసత్యనారాయణ, ఇన్‌చార్జ్ కార్యదర్శి సయ్యద్ మోబీనల ఆధ్వర్యంలో గ్రామసభ జరపగా సభకు హాజరైన 200 మంది సెల్ టవర్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నట్టు అధికారుల సమక్షంలో సంతకాలు చేసి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తక్షణమే టవర్ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని, లేకుంటే మండల కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఇన్‌చార్జ్ కార్యదర్శి తెలిపారు. రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మానురాజు సురేష్, వార్డు సభ్యురాలు ఎం.కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

లంబసింగి ఘాట్ రోడ్డులో కూలిన భారీ వృక్షం

చింతపల్లిఆగస్టు 16(సందేశం టైమ్స్): మండలంలోని లంబసింగి ఘాట్ రోడ్డులో ఉదయం భారీ వృక్షం కూలి రహదారికి అడ్డంగా పడింది. వర్షాల కారణంగా మట్టి నానిపోయి చెట్టు వేరులతో సహా కూలిపోయింది. దీంతో చింతపల్లి–నర్సీపట్నం మార్గంలో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పర్యాటకులు, స్థానిక ప్రయాణికులు రెండు వైపులా ఇరుక్కుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న చింతపల్లి పోలీసు, అటవీ శాఖ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని గొడ్డళ్లు, రంపాలతో కోసి చెట్టును తొలగించారు. దాదాపు రెండు గంటల శ్రమించి చెట్టును పూర్తిగా తొలగించడంతో ట్రాఫిక్ పునరుద్ధరిం చబడింది.

దొడ్లేరులో కలెక్టర్, ఎస్పీ పరిశీలన

క్రోసూరు ఆగస్టు 16(సందేశం టైమ్స్): దొడ్లేరులో చెరువు కట్ట తెగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, డిఎస్పీ హనుమంతరావు ఆదేశించారు. భారీ వానల నేపథ్యంలో గ్రామాన్ని వారు సందర్శించారు. పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, గంటకి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. రెవెన్యూ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో విఆర్ఒ, విఆర్ఎలు ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు.

ఈ రోడ్డును కాస్త పట్టించుకోండి

జమ్మలమడుగు, ఆగస్టు 17(సందేశం టైమ్స్): జమ్మలమడుగులోని తాడిపత్రి– కోవెలకుంట్ల వెళ్లే రోడ్డులో మూడు రోడ్ల కూడలి వద్ద గుంతలు పడి వర్షపునీరు నిలిచి తీవ్ర అసౌకర్యంగా మారింది. దీంతో కోవెలకుంట్ల రోడ్డు నుంచి ద్విచక్ర వాహనాల్లో వెళ్లేవారు రోడ్డు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే బస్సులు, ఇతర భారీ వాహనాలు వెళ్లేటపుడు గుంతల్లో నిలిచిన నీరు వాహనదారులు, పాదాచారు లపై పడి ఇబ్బందులు కలుగుతోందని స్థానికులు వాపోతున్నారు. సంబందిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపి రోడ్డుపై పడిని గుంతలుపూడ్పించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత స్తంభాలు

గుమ్మఘట్ట, ఆగస్టు 17(సందేశం టైమ్స్): మండలంలోని గోనబావి బీసీ కాలనీలో పలు మెయిన లైన విద్యుత స్తంభాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీంతో ఇక్కడ నివాసముంటున్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ ఈదురు గాలులకు ఏ క్షణంలో స్తంభాలు కూలి.. ప్రమాదం సంభవిస్తుందోనని భయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. విద్యుతశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రధానోపాధ్యాయులుగా వాసు దేవయ్య బాధ్యతల స్వీకరణ

సోమల(చిత్తూరు)ఆగస్టు 17(సందేశం టైమ్స్):సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా(ఎఫ్ఎసి) వాసు దేవయ్య శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. గత నెల 31వ తేదీ అప్పటి ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ చెందడంతో తరువాత సీనియర్ ఉపాధ్యాయులు వాసుదేవయ్యను డీఈవో ఆదేశాల మేరకు ప్రధాన ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. పాఠశాల అభివృద్ధికి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలకు విద్యార్థులలో క్రమశిక్షణకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో షకీల్, మురళి, దేవిక, రామానుజులు, హసీనా,, హైదర్ వల్లి, వాత్సల్య, కవిత, రవీంద్ర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులనూ వదల్లేదు

మట్టితో పూర్తిగా కప్పేసిన చిన్నాన్న కర్ర చెరువు

కోటబొమ్మాళి మండలంలో జోరుగా ఆక్రమణలు

ఆయకట్టుదారులకు తప్పని సాగునీటి కష్టాలు

కోటబొమ్మాళిఆగస్టు 17(సందేశం టైమ్స్):: కోటబొమ్మాళి మండలంలో ఆక్రమణలకు అడ్డులేకుండా పోయింది. ఖాళీ స్థలాలే కాదు.. చెరువులు, బందలు, కోనేరులు సైతం ఆక్రమణకు గురై నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఇటీవల కోటబొమ్మాళి పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 237/2లో సుమారు రెండు ఎకరాలు విస్తీర్ణంలో ఉన్న చిన్నాన్న కర్ర చెరువు కబ్జాకు గురైంది. అక్రమార్కులు అంచెలంచెలుగా చెరువును ఆక్రమిస్తూ చెరువు గర్భాన్ని ఇప్పుడు పూర్తిగా మట్టితో కప్పేశారు. ఈ చెరువు కింద సుమారు 45 ఎకరాల ఆయకట్టు సాగవుతుండేది. ఇప్పుడు చెరువు పూర్తిగా నామరూపాలు లేకపోవడంతో రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీనిపై ఇప్పటికే స్థానికులు కొంతమంది రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు పరిశీలించి.. పనులు నిలుపుదల చేశారు. కాగా, మండలంలోని చాలాచోట్ల చెరువులు, బందలు, కోనేరులు ఆక్రమణకు గురవుతున్నాయని ఈ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వాటిని పరిరక్షించాలని కోరుతున్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ అప్పలరాజు వద్ద ప్రస్తావించగా.. చిన్నాన్న కర్ర చెరువు ఆక్రమణ విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆక్రమణలు పరిశీలించామని బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ వార్డెన్ మాకొద్దు

విద్యార్థినులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాదరావు

ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహ విద్యార్థినుల ఆందోళన

విచారణకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న వార్డెన్

ఆగస్టు 17(సందేశం టైమ్స్): స్థానిక ప్రభుత్వ ఎస్సీ బాలికల సంక్షేమ వసతి గృహ విద్యార్థినులు ఆందోళన చేశారు. స్థానిక ఎస్సీ బాలికల వసతిగృహంలో వాచ్‌మన్(మహిళ)పై వార్డెన్ సుశీల దాడిచేయడంతో అలజడి నెలకొంది. ఈ నేపథ్యంలో బాలిక లు అధికారులకిచ్చిన సమాచారం మేరకు కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ నందిగామ ప్రసాదరావు, ఇతర అధికారులతో కలిసి వసతిగృహాన్ని సందర్శిం చేందుకు సాయంత్రం వచ్చారు. అయితే సెలవురోజున విజిట్ చేయడాని మీరెవరంటూ సుమారు అరగంటపైబడే లోపలకు రానీయకుండా వాదించారు. దీంతో పోలీసుల సాయంతో తహసీల్దార్ వసతి గృహం లోపలకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ వార్డెన్ మాకొద్దంటూ విద్యార్థినులు పడు తున్న అవస్థలు వివరించారు. వార్డెన్ బూతులు తిడుతుందంటూ వాపోయా రు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి ముందుకొస్తే బెదిరిస్తుందని తెలి పారు. కలెక్టర్, డీడీలకే కాలర్ పట్టుకు అడిగేదానిని మీరెంత అంటూ ఎమైనా ఫిర్యాదు చేస్తే తరువాత ఉంటాది జాగ్రత్త అని హుకుం చెలాయిస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్ మేడం, మనుమల బట్టలు సైతం మాచేతనే ఉతికిస్తుందని, లేకుంటే కొడతారన్నారు. సాయంత్రమైతే చాలు వసతిగృహం నుంచి సరుకులు మూటలుగా బయటకు తరలిపోతున్నాయని తెలిపారు. మెనూ పాటించకుండా రోజూ వంకాయ కూరే పెడుతున్నారన్నారు. మరమ్మతు పనులు కూడా మాచేతే చేయిస్తుంటరన్నారు. వార్డెన్ కారుడ్రైవర్ ఎప్పుడూ హా స్టల్‌లోనే ఉంటాడు. హాస్టల్‌లో మారూములలోనే తిరుగుతూ ఉండడం కొన్ని సార్లు ఇబ్బందిగా ఉంటుందన్నారు. అదే మాపేరెంట్స్ వస్తే లోపలికి కూడా రానీయడం లేదని వాపోయారు. హాస్టల్‌లో ఉండడం చాలా ఇబ్బందిగా ఉంద న్నారు. దీనిపై ఏఎస్‌డబ్ల్యూవో శ్యామలను తహసీల్దార్ ప్రశ్నించగా.. పలుమా ర్లు షోకాజ్ నోటీసులు ఇచ్చినా తిరిగి సమాధానం లేదని, ఉ న్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఈవార్డెన్ ఉ ంటే మేము హాస్టల్‌లో ఉండలేమని వెంటనే మార్చేయాలని విద్యార్థినులంతా ఉమ్మడిగా తహసీల్దార్‌ను కోరారు. ఎంపీడీవో పి.చంద్రకుమారి, ఎస్ఐ బి.లావణ్య తదితరులు ఉన్నారు.

వేర్వేరు ఘటనల్లో 20 కిలోల గంజాయి స్వాధీనం

పలాస,ఆగస్టు 17(సందేశం టైమ్స్):వేర్వేరు రెండు ఘటనల్లో 20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన ఐదుగురుని అరెస్టు చేసినట్టు కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు. ఆయన ఇందుకు సం బంధించిన వివరాలను వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం మోహన్‌బ్లాక్ రాయ్‌జుకా గ్రామానికి చెందిన అనిసెంట్ నాయక్, బురుంగసాహి గ్రామానికి చెందిన మోహిత్ బిరా, మోహనబ్లాక్‌కు చెందిన రబిత్ బిర్లా స్నేహితులు. వీరు కర్ణాటక రాష్ట్రానికి చెందిన శ్యామ్యూల్‌తో కలిసి గంజాయి వ్యాపారాన్ని ప్రారంభించారు. కిలోకు రూ.8 వేలు చొప్పున ఒడిశావాసులు ఇస్తుండడంతో దీన్నే వ్యాపారంగా చేసుకున్నారు. ఈ క్రమంలో రాత్రి పలాస రైల్వేస్టేషన్ వద్ద పది కిలోల గంజాయితో రైలు ఎక్కేందుకు సిద్ధం కావడంతో కాశీబుగ్గ ఎస్ఐ నర్సింహమూర్తి తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా వారు పట్టుబడ్డారు. వీరి నుంచి పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా గుమ్మా, అడవ గ్రామాలకు చెందిన సురుసింగ్, సమిత్ అభిహోయ్ సంతల్లో పండ్లు కొనుగోలు చేసుకొని ఇతర ప్రాంతాలకు అమ్ముతూ స్నేహితులయ్యారు. వీటితోపాటు గంజాయి రవాణా చేస్తే అధిక డబ్బులు సంపాదించవ్చని భావించారు. ఈ క్రమంలో పలాస రైల్వే స్టేషన్ వద్ద బ్రోకర్లకు గంజాయిని అప్పగిస్తే కిలోకు రూ.వెయ్యి ఇస్తారని సురుసింగ్‌కు అభిహోయ్ చెప్పాడు. దీంతో ఢిల్లీలో ఉండే బ్రోకర్ సులాత్‌పాణికి పది కిలోల గంజాయిని అప్పగించడానికి బైక్‌పై పలాస రైల్వేస్టేషన్‌కు వస్తుండగా సురుసింగ్, సులాత్ పాణి పట్టుబడ్డాడు. గంజాయి స్వాధీనం చేసుకుని వీరిని అరెస్టు చేశారు. ఈ రెండు ఘటనలపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ నర్సింహమూర్తి, సిబ్బందిని సీఐ అభినందించారు.

సత్యసాయి జిల్లాలో ఉగ్రవాదుల కలకలం

ఆగస్టు 17(సందేశం టైమ్స్):ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లాలో ఉ గ్రవాదుల కదలికలు కలకలం సృష్టించాయి. ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఎన్ఐఏ అధికారులు ఓ యువకుడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై నిఘా పెట్టిన ఎన్ఐఏకు ధర్మవరంలోని కోట కాలనీలో నివాసం ఉంటున్న నూర్‌పై అనుమానం వచ్చింది. ఎన్ఐఏ అధికారులు ఓ హోటల్‌లో వంటమనిషిగా పని చేస్తున్న నూర్ కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు.పక్కా సమాచారంతో రెండు రోజుల క్రితం అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడి ఇంట్లో జరిపిన సోదాల్లో ఏకంగా 16 సిమ్ కార్డులు బయటపడ్డాయి. అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. నూర్ సోషల్ మీడియా ఖాతాలపై నిఘా ఉంచారు. ఉ గ్రవాదులతో నూర్‌కు ఉన్న సంబంధాలపై మరింత లోతుగా ఆరా తీస్తున్నారు. ఉ గ్రవాదులతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో నూర్‌ను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేసిన ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

మేడ్చల్ సరోగసీ కేసు.. వెలుగులోకి సంచలన విషయాలు

ఆగస్టు 17(సందేశం టైమ్స్) మేడ్చల్ జిల్లాలో అక్రమంగా సరోగసీ దందా నిర్వహిస్తున్న ఒక ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ సరోగసీ వ్యవహారానికి అంగీకరించిన మహిళలతో సహా మొత్తం తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో రూ.6.74 లక్షల నగదు, కొన్ని బాండ్ పేపర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలు లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు

అద్దె గర్భం మోయడానికి అంగీకరించిన మహిళల చేత నిందితురాలు లక్ష్మి, నరేందర్ రెడ్డి ప్రామిసరీ బాండ్ పేపర్లు రాయించుకున్నారు.

అద్దెగర్భానికి అంగీకరించిన ఒక్కో మహిళకు రూ.5 లక్షలు చొప్పున ఇస్తున్నారు. ఇక, సరోగసీ ద్వారా పిల్లలను కనాలనుకుంటున్న తల్లిదండ్రుల నుంచి రూ.20 నుంచి 25 లక్షలు తీసుకుంటున్నారు. గతంలో ఇదే కేసులో లక్ష్మిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. జులై నుంచి విడుదలైన లక్ష్మి తిరిగి హైదరాబాద్‌లో అదే దందా కొనసాగిస్తోంది. పోలీసుల సోదాల్లో ఘటనా స్థలంలో ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజక్షన్లు లభ్యమయ్యాయి. ఐవీఎఫ్ సెంటర్‌కు వచ్చిన దంపతుల వివరాలను లక్ష్మి ఏజెంట్ల ద్వారా సేకరిస్తోంది. వారిని సరోగసీ వైపు ఆకర్షించి డబ్బులు సంపాదిస్తోంది. లక్ష్మి ఇల్లు సహా అను టెస్ట్ ట్యూబ్ సెంటర్, శ్రీ ఫెర్టిలిటీ, అమూల్య ఫెర్టిలిటీ సెంటర్‌కు సంబంధించిన కొన్ని రిపోర్ట్ పేపర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పలు ఐవీఎఫ్ హాస్పిటల్స్‌తో లక్ష్మికి ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

రాత్రివేళ దంచికొట్టింది..

హైదరాబాద్ సిటీ:ఆఆగస్టు 17(సందేశం టైమ్స్): నగరంలో రాత్రి పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లపై వరద ప్రవాహం కనిపించింది. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రదేశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, కూకట్‌పల్లి, గాజులరామారం, శేరిలింగంపల్లి, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, మాదాపూర్ గచ్చిబౌలి, రాయదుర్గం, నల్లగండ్ల, హఫీజ్‌పేట్, కొండాపూర్, గోపన్‌పల్లి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో పడిన వర్షంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. %కూకట్‌పల్లి, ఆల్విన్ కాలనీలో రోడ్లపై మోకాలి లోతువరకు నీరు నిలిచింది.. జల వాయువిహార్ కాలనీలో రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. ఇదిలా ఉండగా, రామంతాపూర్, హబ్సిగూడ, తార్నాక, మల్కాజిగిరి, ఈసీఐఎల్ ప్రాంతాల్లో మోస్తరు వర్షం పడింది.

ట్రాన్స్‌జెండర్లకు జీహెచ్ఎంసీ అండ..

హైదరాబాద్ సిటీ:ఆగస్టు 17(సందేశం టైమ్స్): సమాజంలో ఇన్నళ్లూ వివక్షకు గురైన వారికి ఇప్పుడు చేయూత లభిస్తోంది. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొందరు ముందుకు వస్తున్నారు. స్వయం ఉపాధి పొందేందుకు వారిలో ఇంకొందరు సిద్ధమవుతున్నారు. ఇదంతా ట్రాన్స్‌జెండర్ల విషయంలో సమాజంలో వస్తున్న మార్పు, వారికి(ట్రాన్స్‌జెండర్ల) భవితపై కలుగుతున్న నమ్మకానికి నిదర్శనం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల నేపథ్యంలో ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ విభాగాలు చొరవ చూపుతున్నాయిఓ సంస్థతో కలిసి జీహెచ్ఎంసీ 155 మంది ట్రాన్స్‌జెండర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చింది. వారిలో 151 మంది స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకు రూ.1.50 కోట్ల రుణం అందించడంలో బల్దియా కీలకంగా వ్యవహరించింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ విభాగంలో ఇప్పటికే 38 మంది ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. జీహెచ్ఎంసీ సహకారంతో చందానగర్‌లో లైట్ హౌస్ కమ్యూనిటీస్ నైపుణ్య కేంద్రంలో నిరుద్యోగులకు కొన్నాళ్లుగా ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా నలుగురు ట్రాన్స్‌జెండర్లు మధురాజ్, ఇమ్రాన్‌ఖాన్, నవీన, వరుణ్‌తేజ్‌లో ఆ కేంద్రంలో గ్రాఫిక్ డిజైన్ కోర్సుల్లో 15 రోజులపాటు శిక్షణ ఇచ్చారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ నలుగురికి మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌లు జాబ్ ఆఫర్ లెటర్లు అందించారు.

చిగురుమామిడిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.. ఆకట్టుకున్న చిన్నారుల వేశధారణ

చిగురుమామిడి, ఆగస్టు 17(సందేశం టైమ్స్): కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిగురుమామిడి, రేకొండ, బొమ్మన పల్లి, గాగిరెడ్డిపల్లి, ఇందుర్తి, తదితర గ్రామాల్లో చిన్నారులు కృష్ణుడు గోపికల వేషధారణలతో అలరించారు. మండల కేంద్రంలోని డార్విన్ స్కూల్లో చిన్నారులు వేషధారణలతో పలువురిని అలరించారు. %ప్రతీ ఏటా కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండుగగా

నిర్వహిస్తామని పాఠశాల కరస్పాండెంట్ సమ్మిరెడ్డి తెలిపారు. కాగా పలు గ్రామాల్లో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామునే దేవాలయాలకు వెళ్లి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ట్రాఫిక్ మార్షల్స్.. పోలీసులకు ప్రత్యామ్నాయంగా రద్దీ ప్రాంతాల్లో విధులు

హైదరాబాద్ ఆగస్టు 17(సందేశం టైమ్స్): హైదరాబాద్ లో ట్రాఫిక్ కష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉదయం 7 గంటలకు మొదలయ్యే ట్రాఫిక్ ఇబ్బందులు అర్ధరాత్రి దాటేంత వరకు వెంటాడుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా కొన్ని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను ఎంపిక చేసి, ఆయా ప్రాంతాల్లో సుమారు 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను రంగంలోకి దింపాలని నిర్ణయించారు. %పలు ఐటీ కంపెనీలు, పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులు, జనసమ్మర్థం ఎక్కువగా ఉన్న ప్రైవేట్ సంస్థల వద్ద ప్రత్యేకంగా ట్రాఫిక్ మార్షల్స్‌ను ఏర్పాటు చేయాలని సీపీ నిర్ణయించారు. సిబ్బంది సరిపోకపోవడం, జంక్షన్ల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కష్టంగా ఉండటంతో ప్రైవేట్ సంస్థలు, కంపెనీల వద్ద పోలీసులు విధులు నిర్వహించడం కష్టంగా మారుతోంది. అలాంటి ప్రాంతాల్లో ఆయా సంస్థలే ముందుకు వచ్చి కొంతమంది సిబ్బందిని నియమించుకోవాలని సీపీ సూచించారు. %సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ)లో భాగంగా సిబ్బందిని నియమించుకుంటే.. వారిని ట్రాఫిక్ పోలీసులకు అనుసంధానం చేశారు.

పోలీసులకు అనుసంధానం చేస్తామని సీపీ వెల్లడించారు. వారికి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విధులపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి మార్షల్స్‌గా తయారు చేస్తామని పేర్కొన్నారు. సీపీ ఆదేశాలతో పదుల సంఖ్యలో సంస్థలు ముందుకొచ్చినట్లు తెలిసింది. మొత్తం 100 ట్రాఫిక్ మార్షల్స్‌ను ఎంపిక చేయాలని సీపీ నిర్ణయించగా, ఇప్పటికే 70 మందిని ఎంపిక చేసి సిటీ

ఓదెలలో రైలు కిందపడి ఆత్మహత్య

ఆగస్టు 17(సందేశం టైమ్స్):పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన ఐలు రాజు గౌడ్(41) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. రైల్వే పోలీస్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాజు గౌడ్ తన కులవృత్తి అయిన కలాలితోపాటు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. %అయితే కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నట్టు కుటుంబీకులు తెలిపారు. తన వ్యవసాయ భూముల సమీపంలో రైల్వే ట్రాక్ ఉండగా అక్కడ రైలు కిందపడి మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

కనకగిరి అడవుల్లో నీలిరంగు పుట్టగొడుగు

సత్తుపల్లి(ఖమ్మంఆగస్టు 17(సందేశం టైమ్స్): న్యూజిలాండ్ దేశానికి చెందిన ఎంటోలోమా హెూచెస్టెటెరీ జాతికి చెందిన నీలి ఆకాశ పుట్టగొడుగు (స్కైబ్లూ మష్రూమ్) మన కనకగిరి అడవుల్లో మొలకెత్తింది. ఈ విషయాన్ని ఎఫ్‌డీవో వాడపల్లి మంజులి వివరించారు. సత్తుపల్లి ఫారెస్ట్ డివిజన్‌లోని పెనుబల్లి, కల్లూరు మండలాల్లో విస్తరించి ఉన్న కనకగిరి హిల్స్‌లోని పులిగుండాల వద్ద ఈ అరుదైన మష్రూమ్ మొలకెత్తిందన్నారు. దీనిని ఆహారంగా తీసుకున్నట్లయితే పాయిజన్‌లా మారుతుందని చెప్పారు.పులిగుండాల ప్రాజెక్టుకు సమీపంలో

ఉన్న పురాతన శివాలయం (గుండెపూడి) వెనుక దట్టమైన అటవీ ప్రాంతంలో ఈ మష్రూమ్‌ను కనుగొన్నట్లు పేర్కొన్నారు. విలక్షణమైన రంగు కలిగి ఈ నీలి ఆకాశ పుట్టగొడుగు అరుదైన లక్షణమైన అజులీన్ వర్ణ ద్రవ్యాల వల్ల కలుగుతుందని, వర్షాకాలంలో తేమస్థాయిలకు అనుకూలంగా ఉన్నచోట్ల మొలకెత్తుతుందని అ?ధికారులు తెలిపారు. న్యూజిలాండ్ దేశంలో 2002లో జారీచేయబడిన యాభై డాలర్ల నోటుపై ఈ పుట్టగొడుగు చిహ్నంగా కనపిస్తుందని,ఇది ఒక సాప్రోబిక్ శిలీంద్రమని, సేంద్రీయ పదార్థాన్ని విచ్ఛిన్నం చేస్తుందని, అటవీ ప్రాంతంలో పోషకచక్రానికి దోహదం చేస్తుందని ఎఫ్‌డీవో తెలిపారు. తెలంగాణ అడవుల్లో జీవవైవిధ్యం సంరక్షించబడుతుందని, భవిష్యత్ తరాల కోసం, ఇతర పరిశోధనల కోసం మనం రక్షించాల్సిన ఆవశ్యకత ఉందని, ఇలా వివిధ రకాలు, జాతులకు చెందిన పశు పక్ష్యాదులు, జీవాలతో పాటు అరుదైన రకానికి చెందిన మొక్కలు మనకు దర్శనమివ్వడం సంతోషంగా ఉందన్నారు.

మార్కెట్ ధర చెల్లించాలంటూ.. మామునూరు విమానాశ్రయం భూ నిర్వాసితుల ధర్న

కరీమాబాద్,ఆగస్టు 17(సందేశం టైమ్స్): మామునూరు విమానాశ్రయ భూసేకరణ వ్యవహారం రెండడుగులు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్నచందంగా సాగుతున్నది. ప్రభుత్వం చెల్లించే పరిహారం విషయంలో భూమిని కోల్పోతున్న రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఇటీవల భూసేకరణకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.. గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాల రైతుల నుంచి భూమిని సేకరించాలని ఆదేశించింది. %ఒక ఎకరానికి రూ.1.20 కోట్లు చెల్లిస్తామని ప్రకటించింది. అయితే బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.5 కోట్ల విలువ చేసే భూమికి రూ.1.20 కోట్లు చెల్లించడం సబబు కాదంటూ రైతులు ఆందోళనకు దిగారు. తమ భూములకు న్యాయమైన ధర అందించాలని నక్కలపల్లి, గుంటూరు పల్లి రహదారి మధ్యలో రోడ్డుపై బైఠాయించారు. రహదారి సమీపంలో ఉన్న తమ భూములకు రూ.2 నుంచి రూ.3 కోట్ల వరకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

చరిత్ర సృష్టించిన 10 ఏళ్ల చిన్నారి .. గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించి సరికొత్త రికార్డ్

సాధారణంగా ఒక 10 ఏళ్ల చిన్నారి ఏం చేస్తుంది? స్కూల్‌కు వెళ్తుంది, ఆటలు ఆడుతుంది, టీవీ చూస్తుంది. కానీ, ఇక్కడ మనం చెప్పబోయే చిన్నారి బోధనా శివానందన్ మాత్రం తన అద్భుతమైన చెస్ ఆటతో అదరగొడుతోంది. ఇటీవల జరిగిన 2025 బ్రిటిష్ చెస్ చాంపియన్‌షిప్‌లో, ఈ 10 ఏళ్ల చిన్నారి గ్రాండ్‌మాస్టర్ పీటర్ వెల్స్ (వయసు 60) ను ఓడించి చెస్ ప్రపంచానికి షాక్ ఇచ్చింది. దీంతో చరిత్రలో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన అత్యంత చిన్న వయస్కురాలిగా తన పేరు లిఖించుకుంది. భారత సంతతికి చెందిన బోధనాకు చెస్ పట్ల ఆసక్తి ఎలా వచ్చిందంటే, ఆమెకు 5 ఏళ్ల వయసులో ఒక చెస్ సెట్ బహుమతిగా లభించింది. అందులో తనకు క్వీన్స్ బాగా నచ్చాయంటా. అప్పటి నుంచే తన నాన్న సహకారంతో ఆట నేర్చుకున్నట్లు బోధనా తెలిపింది. దీంతోపాటు యూట్యూబ్ వీడియోలు చూసుకుంటూ నేర్చుకుంది. ఆ తర్వాత ఆమె స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించింది. అలా ఆమె టాలెంట్ వెలుగులోకి వచ్చింది. ఆమె తల్లిదండ్రులు భారతదేశంలోని తమిళనాడు తిరుచిరాపల్లికి చెందిన వారు కాగా, ప్రస్తుతం లండన్?లో ఉంటున్నారు. ఆగస్ట్ 10, 2025న లివర్‌పూల్‌లో జరిగిన బ్రిటిష్ చెస్ చాంపియన్‌షిప్‌లో చివరి రౌండ్‌లో గ్రాండ్‌మాస్టర్ పీటర్ వెల్స్‌ను బోధనా ఓడించింది. ఆ రోజున ఆమె వయసు 10 సంవత్సరాలు, 5 నెలలు, 3 రోజులు. అంతకుముందు అమెరికన్ చెస్ ప్లేయర్ కారిస్సా యిప్ 2019లో 10 సంవత్సరాలు, 11 నెలలు, 20 రోజుల్లో ఒక గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించింది. ఇప్పుడు బోధనా ఆ రికార్డును బ్రేక్ చేసింది. బోధనా చెస్ గేమ్ గురించి తన అభిప్రాయం చాలా స్పష్టంగా చెబుతుంది. నాకు గొప్ప ప్లేయర్లతో ఆడటం ఇష్టం. ఎందుకంటే వాళ్ల దగ్గరి నుంచి నేర్చుకోగలుగుతాను. ఓడినా సరే, వాళ్లు ఎలా ఆడుతున్నారో తెలుసుకుని నేనేం తప్పు చేశానో అర్థం చేసుకుంటానని తెలిపింది. ఇది తెలిసిన అనేక మంది ఇంత చిన్న వయసులో ఈ స్థాయి స్పష్టత, నైపుణ్యం ఉండటం నిజంగా గ్రేట్ అని మెచ్చుకుంటున్నారు.

ఆస్ట్రేలియన్ క్రికెట్ దిగ్గజం బాబ్ సింప్సన్ 81 ఏళ్ల వయస్సులో మృతి



ఆస్ట్రేలియన్ క్రికెట్ దిగ్గజాల్లో ఒకరైన బాబ్ సింప్సన్ శనివారం సిడ్నీలో 89 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు మాజీ టెస్ట్ కెప్టెన్, ఆస్ట్రేలియా తొలి పూర్తి కోచ్‌గా విశేష సేవలందించిన సింప్సన్ మరణవార్తను క్రికెట్ ఆస్ట్రేలియా అధికారికంగా ప్రకటించింది. దీనిపై స్పందించిన క్రికెట్ ఆస్ట్రేలియా , దక్షిణాఫ్రికాతో జరగబోయే తొలి వన్డేలో ఆట ప్రారంభానికి ముందు నిశ్శబ్దంతో, నలుపు బ్యాడ్జీలు ధరించి నివాళులు అర్పించనున్నట్లు తెలిపింది. రోజర్ బాడ్లీ సింప్సన్ పేరుతో జన్మించిన బాబ్, కేవలం 16 ఏళ్ల వయస్సులోనే న్యూసౌత్ వేల్స్ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అడుగుపెట్టారు. తర్వాత ఆయన 62 టెస్ట్‌లు ఆడి 4,869 పరుగులు చేసి, సగటు 46.81తో 10 శతకాలు, 27 అర్ధశతకాలు నమోదు చేశారు. ఓ మ్యాచులో అత్యధిక వ్యక్తిగత స్కోరు 311 పరుగులు. 1964లో ఇంగ్లాండ్‌పై ఓ అద్భుతమైన ఇన్నింగ్స్ రూపంలో గుర్తుండిపోయిందిబ్యాటింగ్ మాత్రమే కాదు, సింప్సన్ అద్భుతమైన స్లిప్స్ (110 క్యాచ్‌లు), అలాగే లెగ్ స్పిన్నింగ్ వేసి 71 వికెట్లు పడగొట్టాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఆయన 257 మ్యాచ్‌లు ఆడి 21,029 పరుగులు చేశారు. వీటిలో 60 శతకాలు, 349 వికెట్లు ఉన్నాయి. 62 టెస్ట్‌లలో 39 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించిన సింప్సన్, అతని భాగస్వామి బిల్ లారీతో కలిసి 382 పరుగుల ఓపెనింగ్ ఇప్పటికీ రికార్డుగా ఉంది. 1977లో వరల్డ్ సిరీస్ క్రికెట్ కారణంగా జట్టు బలహీనపడిన సమయంలో, సింప్సన్ 41 ఏళ్ల వయస్సులో రిటైర్మెంట్‌ను విడిచిపెట్టి మళ్లీ జట్టుకు నాయకత్వం వహించారు. ఆ క్రమంలో భారత్‌పై 3–2 విజయానికి జట్టు నాయకత్వం వహించడం ఒక కీలక ఘట్టంగా నిలిచింది. 1986 నుంచి 1996 వరకు సింప్సన్ ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు ప్రధాన కోచ్‌గా పని చేశారు. 1987 వరల్డ్ కప్ విజయం, 1989లో ఇంగ్లాండ్‌లో అశెస్ విజయాలు, 1995లో వెస్టిండీస్‌ను వారి సొంతగడ్డపై ఓడించడం వంటి గొప్ప విజయాలు ఆయన కోచ్‌షిప్‌లోనే సాధ్యం అయ్యాయి.

గర్ల్‌ఫ్రెండ్స్ పిల్లలను చదివిస్తున్నాడు.. కూతుర్ని చూడడం లేదు.. షమీపై భార్య తీవ్ర ఆరోపణలు..

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ మరోసారి వార్తల్లో నిలిచాడు. అతడి నుంచి విడిగా ఉంటున్న భార్య హసీన్ జాహన్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. షమీని స్త్రీలోలుడిగా అభివర్ణించారు. ప్రియురాళ్ల పిల్లలను మంచి స్కూళ్లలో చదివిస్తూ, కన్నకూతురి చదువును మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. షమీకి, హసీన్ జాహన్‌కు ఐరా అనే కుమార్తె ఉన్న సంగతి తెలిసిందే. ఐరాకు ఓ ఇంటర్నేషన్ స్కూల్‌లో సీటు వచ్చిందని చెబుతూనే, షమీపై జాహన్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'ఐరా తండ్రి ఓ బిలియనీర్. అయినా కూతురి స్కూల్ ఫీజుకు మాత్రం డబ్బులు ఇవ్వడు. ఉంపుడుగత్తెల పిల్లలను మంచి స్కూళ్లలో చదివిస్తున్నాడు. కూతురి చదువుకు మాత్రం డబ్బులు లేవని చెబుతున్నాడు. తన గర్ల్‌ఫ్రెండ్స్‌ను విమానాల్లో బిజినెస్ క్లాస్‌ల్లో తీసుకెళ్లడానికి లక్షలు ఖర్చు చేస్తాడు. కూతురుని మాత్రం పట్టించుకోడు. అతడు ఒక స్త్రీలోలుడు' అని హసీన్ జాహన్ విమర్శించారు. మాజీ మోడల్ అయిన జాహన్ 2014 లో మహ్మద్ షమీని వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు 2015లో ఒక కూతురు పుట్టింది. మహ్మద్ షమీపై గృహ హింస ఆరోపణలు చేస్తూ హసీన్ జాహన్ 2018 నుంచి షమీకి దూరంగా ఉంటున్నారు. కాగా, షమీ నెలకు రూ.4 లక్షల భరణం చెల్లించాలని కలకత్తా హైకోర్టు ఇటీవల ఆదేశించింది.

మరో ఇద్దరు టాప్ ఆటగాళ్లతో ఎక్స్ఛేంజ్ ఆఫర్..

భారత జట్టుకు చిన్న విరామం ఉన్న సమయంలో ఐపీఎల్ పుకార్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అత్యంత డిమాండ్ ఉన్న ఆటగాడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్, భారత %ఖ20×% ఓపెనర్ సంజు సామ్సన్ గురించి కీలక విషయం తెలిసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ లో శాంసన్ చేరినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది పోటీకి వేలానికి ముందే ఆర్ఆర్ కెప్టెన్ ఎంపిక ఉన్న నేపథ్యంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రఘువంశీ లేదా రమణ్‌దీప్ సింగ్ వంటి హై ప్రొఫైల్ ఆటగాళ్లను రాజస్థాన్‌కు ఇచ్చి సంజును తమ టీమ్‌లోకి కేకేఆర్ తీసుకోవాలని యోచిస్తోందంటా. ఇందులో రమణ్‌దీప్ గత సంవత్సరం ఇండియా తరఫున అరంగేట్రం కూడా చేశాడు. కానీ వీళ్ళిద్దరూ రాజస్థాన్‌కి అవసరమా అన్నది ప్రశ్న. ఎందుకంటే %==%కి ప్రస్తుతం అవసరమైనది స్పష్టమైన పేస్ బౌలింగ్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో నమ్మదగిన బ్యాటింగ్ కావాలి. కానీ ఈ ఇద్దరి స్టైల్ ఆ అవసరాలకు పూర్తిగా సరిపోరు. అయినా ఫ్యూచర్ ఇన్‌వెస్ట్మెంట్‌గా చూసుకుంటే మాత్రం వారు ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. సంజు సామ్సన్ పేరున్న ఆటగాడు. భారత జట్టులో టీ20 ఓపెనర్‌గా వెలుగొందుతున్న అతను, ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా కూడా సేవలందిస్తున్నాడు. ఈసారి మాత్రం సంజును సంపాదించుకోవాలనే ఉత్సాహంలో ఇతర జట్లు బరిలో దిగాయి. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ సంజును తమ టీమ్‌లోకి తీసుకునేందుకు ఆసక్తిగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు కొలకతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) కూడా సంజు కోసం రంగంలోకి దిగింది. సంజు సామ్సన్ 100% సరిపోయే ప్లేయర్. ఎందుకంటే వికెట్ కీపింగ్ విషయంలో బాధ్యతలు ఎక్కువగా తీసుకుంటాడు. కాబట్టి గుర్బాజ్ లేదా డికాక్‌లకు సెలక్షన్ కన్‌ఫ్యూజన్ తగ్గుతుంది. టాప్ ఆర్డర్ బ్యాటింగ్‌ని పెంచుకోవచ్చు. ఇండియన్ ప్లేయర్ కావడం వల్ల ఓవర్సీస్ స్పాట్‌ను సేవ్ చేసుకోవచ్చు. కానీ ఇక్కడ చిన్న ట్విస్ట్ ఉంది. సంజుకు కోసం ఏకంగా రూ.18 కోట్ల రిటైనర్ రేంజ్ ఉంది. కానీ %ఖఖ=% ఇచ్చే ఇద్దరు ప్లేయర్ల కలిపి విలువ కేవలం రూ.7 కోట్లు మాత్రమే. కాబట్టి ఈ ట్రేడ్‌కి ఇంకా ఎక్కువ ఇచ్చుకునే అవకాశం ఉంది. దీనిపై మరికొన్ని రోజుల్లో క్లారిటీ రానుంది.

ఆరో స్థానంలో గుకేష్

లూయిస్ (యూఎస్ఏ): వరల్డ్ చెస్ టూర్‌లో భాగంగా జరుగుతున్న సెయింట్ లూయిస్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టోర్నీలో ప్రపంచ చాంపియన్ గుకేష్ ఆరో స్థానానికి దిగజారాడు. బ్లిట్జ్‌లో తొలి తొమ్మిది రౌండ్లలో గుకేష్ ఒక విజయం సాధించి, నాలుగు గేమ్‌లు డ్రాగా ముగించాడు. దాంతో మొత్తం 13 పాయింట్లతో వియత్నాం గ్రాండ్‌మాస్టర్ లీమ్ లేతో కలిసి గుకేష్ సంయుక్తంగా ఆరో స్థానంలో నిలిచాడు.

ఆ ముగ్గురు అదరగొట్టారు

బ్రిస్బేన్: ఓపెనర్ యాస్తిక భాటియా (66), కెప్టెన్ రాధా యాదవ్ (60), తనూజా కన్వర్ (50) అర్ధ సెంచరీలతో మెరవడంతో ఆస్ట్రేలియా 'ఎ' జట్టుతో వన్డే సిరీసను భారత్ 'ఎ' టీమ్ మరో మ్యాచ్ మిగిలుండగానే కైవసం చేసుకుంది. శుక్రవారం ఇక్కడ ఉత్కంఠగా జరిగిన రెండో మ్యాచ్‌లో 2 వికెట్లతో ఆతిథ్య జట్టును ఓడించింది. మొదట ఆసీస్ 50 ఓవర్లలో 265/9 స్కోరు చేసింది. అలీసా హీలీ (91), కిమ్ గార్త్ (41 నాటౌట్) రాణించారు. స్పిన్నర్ మిన్ను మణి 3, పేసర్ సైమా ఠాకూర్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 'ఎ' 49.5 ఓవర్లలో 266/8 స్కోరు చేసి గెలిచింది. ప్రేమా రావత్ (32 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడింది. ఎడ్గర్, హేవార్డ్, జార్జియా తలా 2 వికెట్లు తీశారు. ఛేదనలో 83/4తో ఇబ్బందుల్లో పడిన దశలో రాధ, యాస్తిక ఐదో వికెట్‌కు 68 పరుగులు జోడించి పరిస్థితి చక్కదిద్దారు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత ఓ దశలో మనోళ్లు 193/7 స్కోరుతో ఉండడంతో ఓటమి తప్పదేమోననిపించింది. అయితే తనూజ, ప్రేమ ఒత్తిడిని అధిగమించి ఎనిమిదో వికెట్‌కు 68 రన్స్ జోడించడం ద్వారా జట్టును విజయ తీరాలకు చేర్చారు

బిజినెస్

ఆగస్టులో ధమాకా ఆఫర్.. వడ్డీ రేట్లను తగ్గించిన

దేశంలోని ప్రముఖ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ బరోడా , ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక తమ కస్టమర్లకు గుడ్ న్యూస్ తెలిపాయి. ఎందుకంటే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత రుణ రేటును తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో లోన్ తీసుకోవాలనుకుంటున్న వారికీ, ఇప్పటికే ఫ్లోటింగ్ రేట్ లోన్లు తీసుకున్న వారికీ ఇది శుభవార్త అని చెప్పవచ్చు. %వడ్డీ రేట్లు తగ్గితే నెలవారీ ఈఎంఐల భారం కొంత తగ్గనుంది. ప్రధానంగా హౌసింగ్ లోన్, కార్ లోన్, పర్సనల్ లోన్ తీసుకునే వారికి ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది. అయితే ఈ కొత్త రేట్లు ఎప్పటి నుంచి అనేది బ్యాంకులు ఒక లోన్‌కు కనీసంగా వసూలు చేయగల వడ్డీ రేటు. దీన్ని బ్యాంకులు తమ ఖర్చులు, ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా నిర్ణయిస్తాయి. తగ్గితే, ఫ్లోటింగ్ వడ్డీ రేటుతో తీసుకున్న హోం లోన్, పర్సనల్ లోన్‌లపై వంటి వాటిపై వడ్డీ తగ్గుతుంది. అంటే మీ నెలవారీ ఈఎంఐ భారం కూడా తగ్గుతుంది. %వాదీ×%లో హోం లోన్ తీసుకుంటే ఎక్కువగా 1 మీద ఆధారపడుతుంది. కాబట్టి ఇది 8.80% నుంచి 8.75%కి తగ్గడం మంచి పరిణామం. కూడా తమ రేట్లను %వాదీ×% లాగే ఉంచింది. ఫలితంగా వినియోగదారులకు అదే స్థాయిలో ప్రయోజనం చేకూరనుంది. కంటే కొంచెం ఎక్కువే ఉన్నా, ఈ తగ్గింపు వల్ల %జువీ×%లో మాత్రం మార్పు రానుంది.

మీ లోన్ ఇంకా మంజూరు కాలేదా.. ఇవి పాటించండి, వెంటనే అప్రూవల్

మీరు లోన్ కోసం అప్లై చేసినా కూడా ఇంకా మంజూరు కాలేదా. ఇలాంటి క్రమంలో మీరు కొన్ని విషయాలను తప్పకుండా తెలుసుకోవాలి. లోన్ అప్లై చేసే ముందు కొన్ని విషయాలు పాటించడం ద్వారా మీరు వేగంగా రుణం పొందే అవకాశం ఉంటుంది. మీరు చేసే చిన్న చిన్న తప్పులు మీకు లోన్ ఆలస్యంగా వచ్చేలా చేస్తాయి. అయితే ఆ తప్పులు ఏంటి, ఏం చేయకుండా ఉండాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. లోన్ అప్లై చేసేటప్పుడు సాధారణ తప్పు డాక్యుమెంట్ల సమర్పణలో జరుగుతుంది. ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఆదాయ రుజువు, బ్యాంక్ స్టేట్‌మెంట్ లేదా ఇతర ముఖ్యమైన పత్రాలు అసంపూర్తిగా ఉంటే, బ్యాంకు మీ అప్లికేషన్‌ను తిరస్కరించవచ్చు లేదా ఆలస్యం చేయవచ్చు. ఇలాంటి సమయంలో బ్యాంకు అడిగిన అన్ని డాక్యుమెంట్ల లిస్టును ముందుగా తెలుసుకుని, సరిగ్గా సమర్పించండి. డాక్యుమెంట్ల శాలరీ స్లిప్, స్టేట్ మెంట్ సహా అన్ని వివరాలను ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకుని సమర్పించండి. 2. సిబిల్ స్కోర్ సమస్యలు మీ సిబిల్ స్కోర్ లోన్ మంజూరులో కీలక పాత్ర పోషిస్తుంది. 750 కంటే తక్కువ స్కోర్ ఉంటే, బ్యాంకులు మీ అప్లికేషన్‌ను సీరియస్‌గా తీసుకుంటాయి. క్రెడిట్ కార్డ్ బిల్లులు ఆలస్యంగా చెల్లించడం, గతంలో తీసుకున్న లోన్ల రీపేమెంట్‌లో జాప్యం వంటివి సిబిల్ స్కోర్‌ను దెబ్బతీస్తాయి. లోన్ అప్లై చేయడానికి ముందే మీ సిబిల్ స్కోర్‌ను చెక్ చేసుకోండి. ఒకవేళ స్కోర్ తక్కువగా ఉంటే, క్రెడిట్ కార్డ్ బిల్లులు, ఇతర ఈఎంఐలను చెల్లించి స్కోర్ పెంచుకున్న తర్వాత అప్లై చేయండి. 3. తప్పుడు సమాచారం అప్లికేషన్ ఫారమ్‌లో తప్పుడు సమాచారం ఇవ్వడం మరో పెద్ద తప్పు. ఉదాహరణకు మీ ఆదాయం, ఉద్యోగ వివరాలు లేదా ఇతర వ్యక్తిగత

సమాచారాన్ని తప్పుగా ఇస్తే, బ్యాంకు వెరిఫికేషన్ సమయంలో మీ అప్లికేషన్‌ను తిరస్కరిస్తారు. ఎల్లప్పుడూ నిజాయితీగా సమాచారం ఇవ్వండి. బ్యాంకు ధికారులతో సంప్రదించి, మీ సమాచారం సరిగ్గా ఉందని నిర్ధారించుకోండి. 4. లోన్ గురించి స్పష్టత లేకపోవడం చాలామంది తమకు ఏ రకమైన లోన్ అవసరమో స్పష్టంగా నిర్ణయించుకోకుండా అప్లై చేస్తారు. ఉదాహరణకు హోమ్ లోన్, పర్సనల్ లోన్, బిజినెస్ లోన్ ప్రతి లోన్‌కు భిన్నమైన అర్హతలు, డాక్యుమెంట్లు అవసరం అవుతాయి. మీ అవసరాలను బట్టి లోన్ రకాన్ని ఎంచుకోండి. బ్యాంకు అధికారులతో లేదా ఫైనాన్షియల్ అడ్వైజర్‌తో మాట్లాడి సరైన లోన్ ఎంపిక చేసుకోండి. 5. ఎక్కువ లోన్ అప్లికేషన్లు ఒకేసారి అనేక బ్యాంకులలో లోన్ కోసం అప్లై చేయడం వల్ల కూడా ఇబ్బందులు వస్తాయి. ఇది మీ సిబిల్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలాంటి క్రమంలో బ్యాంకులు మిమ్మల్ని ఆర్థికంగా అస్థిరంగా భావించవచ్చు. అందుకే ఒకటి లేదా రెండు బ్యాంకులలో మాత్రమే అప్లై చేయండి. మీ అప్లికేషన్ తిరస్కరిస్తే, కారణాలను తెలుసుకుని తర్వాత కొన్ని రోజులకు అప్లై చేయండి .

స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు..ఫెస్టివల్ సీజన్‌లో వినియోగదారులపై ప్రభావం

మీరు గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తే బిల్ కొంచెం ఎక్కువగా అనిపించిందా? దీనికి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇండియాలో అగ్రగామిగా ఉన్న ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ, పలు ప్రాంతాల్లో తన ఫీజును రూ. 14కి పెంచింది ఇది దాదాపు 17% పెంపు. %కానీ ఇది తాత్కాలిక చర్య అని కంపెనీ చెబుతోంది. ఫెస్టివల్ సీజన్ సమయంలో కొన్ని హై డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ ఆర్డర్లను హ్యాండిల్ చేయడం కోసం ఈ ఫీజు పెంపు చేసినట్టు తెలుస్తోంది. ఇది లాంటి సర్జ్ ప్రైసింగ్ విధంగా అనిపించవచ్చు. స్విగ్గీ చెబుతోందే ఇది స్థిరమైన మార్పు కాదు. పండుగల సమయంలో మాత్రమే అమలవుతోంది. దీని తర్వాత అదే విధంగా కొనసాగుతుందా లేదా అనేది ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. ఈ ప్లాట్‌ఫారమ్ ఫీజు 2023లో మొదట ప్రవేశపెట్టినప్పుడు కేవలం రూ. 2 మాత్రమే. ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో అది రూ. 14కి చేరింది, అంటే 600% పెరిగింది.

మరింతగా తగ్గిన బంగారం ధర.. ఈ రోజు మీ నగరంలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం ధరలు ఇటీవల ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అయ్యాయి (. అయితే ప్రస్తుతం మళ్లీ క్రమంగా కిందికి దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్ట్ 16న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 230కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 92, 790కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర వంద రూపాయల మేర తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 01, 380కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 92, 940కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 230కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 790కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

జీఎస్‌టీలో మలివిడత సంస్కరణలు

న్యూఢిల్లీ: జీఎస్‌టీ వ్యవస్థను సమూలంగా సంస్కరించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని ప్రతిపాదనలు చేసింది. వచ్చే నెలలో జరిగే జీఎసటీ మండలి సమావేశంలో దీనిపై చర్చజరగనుంది. పన్ను ఎగవేతలు, బోగస్ ఇన్వాయిసలతో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) స్వాహాకు చెక్ చెప్పేలా ఈ సంస్కరణలు ఉంటాయని అధికార వర్గాలు చెప్పాయి. వేగంగా జీఎసటీ రిజిస్ట్రేషన్, రిటర్న్‌ల ప్రాసిసెంగ్, రిఫండ్‌ల క్లియరెన్స్ ఉండేలా ఈ సంస్కరణలు ఉంటాయని సమాచారం. ఈ సంస్కరణలను అధికార వర్గాలు 'మలివిడత జీఎసటీ సంస్కరణలు'గా అభివర్ణించాయి.

పబ్లిక్ ఇష్యూకి ఆర్ఎస్ బ్రదర్స్

ల ఆర్ఎస్ బ్రదర్స్ సహా పలు బ్రాండ్‌నేమ్స్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రిటైల్ స్టోర్లను నిర్వహిస్తున్న హైదరాబాద్ సంస్థ ఆర్ఎసబీ రిటైల్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కి వస్తోంది. ఇందుకు అనుమతి కోరుతూ క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగం గా రూ.500 కోట్ల తాజా ఈక్విటీ షేర్ల జారీతో పాటు ప్రమోటర్ల వాటాకు చెందిన 2.98 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతిన విక్రయించనున్నట్లు కంపెనీ డీఆర్‌హెచ్‌పీలో వెల్లడించింది. ఐపీఓ ద్వారా కంపెనీ మొత్తం రూ.1,500 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు వెల్లడించాయి.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006